

# ఖాళీ సీట్లు..
# కలెక్టర్ ఫైర్!

- ఉద్యోగులు సమయపాలన పాటించాలి
- ఐడీఓసీ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు
- 10:30 దాటితే జీతంలో కోత... కలెక్టర్ అంకిత్ హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖలను ఆకస్మికంగా మిగతా.. 2లో


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం । 22 । మే । 2026

# అంగరంగ వైభవంగా
# అంత్య పుష్కరాలు

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కరాల తొలి రోజు ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర స్నానం నిర్వహించబడింది. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహా దారు శ్రీ గోవింద హరి తదితరులు ఆచరించారు.

అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు.

పుష్కరాలసందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదు పాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వ హించుకునేలా అన్ని శాఖలు సమ న్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. తెలిపారు.



# వార్త రాస్తే
# బెదిరింపులా?

- రోడ్డు వార్తపై రగడ
- ప్రజా సమస్య రాస్తే ఆగ్రహం

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల తీరు కలకలం రేపుతోంది. ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులపై కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో సీసీ రోడ్డు ఇరువైపులా ఏర్పడిన గుంతల సమస్యపై వార్త ప్రచురించినందుకు రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్‌కు చెందిన ఓ విలేకరిపై స్థానిక కాంగ్రెస్ ఐదో వార్డు కౌన్సిలర్ భర్త దాముక రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడిన ఘటన వెలుగులోకి వచ్చింది.

### రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం.. ప్రమాదాలకు దారి

క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని అమరవాది గ్రామంలో రెండు నెలల క్రితం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే రోడ్డు పూర్తయిన అనంతరం ఇరువైపులా మట్టి నింపకపోవడంతో రహదారి ఎత్తుగా మారి, ఎదురెదురుగా వచ్చే వాహనాలు పక్కకు తప్పుకునే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు వార్డు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో కొందరు తమ ఇళ్ల ఎదుట స్వంత ఖర్చులతో కంకర వేయించుకున్నారు. మిగతా.. 2లో

# పని చేసే చోట
# నీడ సదుపాయం

### ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు
### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ – జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని




సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ మిగతా.. 2లో

# వార్త రాస్తే బెదిరింపులా?

మొదటి పేజీ తరువాయి..

ప్రజల ఇబ్బందులను గుర్తించిన విలేకరి ఈ అంశంపై పత్రికలో కథనం ప్రచురించారు.

### నాయకుల సమక్షంలోనే విలేకరిపై దూషణలు

వార్తా కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ భర్త దాముక రమేష్.. రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన విలేకరిని అడ్డుకుని, మా వార్డుపై వార్త ఎలా రాస్తావు అంటూ దూషిస్తూ బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన స్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ సహా పలువురు నాయకుల సమక్షంలో జరిగింది. వార్డు కౌన్సిలర్ దాముక శిరీష అయినప్పటికీ, ఆమె భర్త రమేష్ పెత్తనం చెలాయిస్తూ ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

### వార్త అక్షర సత్యం అంటున్న గ్రామస్తులు

విలేకరిపై దురుసుగా ప్రవర్తించిన ఘటనపై స్థానిక విలేకరుల బృందం గురువారం అమరవాది గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించింది. గ్రామస్తులతో మాట్లాడగా, పత్రికలో వచ్చిన వార్త పూర్తిగా నిజమని వారు స్పష్టం చేశారు.రోడ్డు నిర్మాణం పూర్తై రెండు నెలలు గడిచినా ఇరువైపులా మట్టి వేయకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు ప్రమాదకరంగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే విలేకరులను అధికార పార్టీ అండతో బెదిరించడం సరికాదని వారు మండిపడ్డారు.

### అధికారులు, మంత్రి స్పందించాలని డిమాండ్

త్వరలో విద్యాసంస్థలు ప్రారంభం కానుండటంతో స్కూల్



బస్సులు, ఆటోలు రాకపోకలు పెరిగి ప్రమాదాల ముప్పు మరింత అధికమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్డు ఇరువైపులా ఉన్న గుంతలు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి తక్షణమే రోడ్డు ఇరువైపులా మట్టి నింపి ప్రమాదాలను నివారించాలని అమరవాది గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఖాళీ సీట్లు.. కలెక్టర్ ఫైర్!

మొదటి పేజీ తరువాయి..

తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించి సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు లేకుండా ఆలస్యంగా కార్యాలయాలకు వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆలస్యంగా హాజరైన ఉద్యోగుల ఈరోజు జీతంలో కోత విధించాలని సూచించారు.

సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు వచ్చిన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్లో సంతకం చేయాలని, సమయానికి రాని వారిని లేదా సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో పర్యటించిన గవర్నర్ దంపతులు

### సరస్వతి అంత్య పుష్కరాల్లో

### పుణ్య స్నానం ఆచరించిన గవర్నర్ దంపతులు

**భూపాలపల్లి,అక్షిత ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం పాల్గొన్నారు.. పుష్కరాల్లో పాల్గొనడానికి వచ్చిన గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.. ముందుగా







గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.. అనంతరం ఆలయ వేద పండితులు మేళ తాళాలు, పూర్ణకుంభంతో గవర్నర్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు.

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు గోదావరి అంత్య పుష్కరాల్లో పవిత్ర స్నానం ఆచరించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాళేశ్వర క్షేత్ర విశిష్టతను ఆలయ అధికారులు ఆయనకు వివరించారు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిని గవర్నర్ దంపతులు కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు..గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు..

### నూతన మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం రూ 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంను కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి

ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యూజియంను పరిశీలించి,అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను



గవర్నర్ ఆసక్తిగా వీక్షించారు..ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

# పని చేసే చోట నీడ సదుపాయం

మొదటి పేజీ తరువాయి..

సదుపాయం, తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

### కొనుగోలు కేంద్రంలో తనిఖీ

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు.



ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు. పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**భీంగల్, అక్షిత న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా భీంగల్ పట్టణంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు పరస అనంతరవు ,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెనకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు ముఖ్యంగా ఆయన సమాచార సాంకేతిక రంగాన్ని మరియు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కొరకు ఆయన చేసిన కృషిని మరువలేమన్నారు. భారత దేశాన్ని అగ్రదేశాల సరసన నిలిపిన ఘనత రాజీవ్ గాంధీ కే సొంతం అని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో భీంగల్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు పరస అనంతరావు, భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు ,భీంగల్ మండల వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచ్ లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణి

### మండల విద్యాధికారి బహీర్ అహ్మద్

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలో వేసవి కబడి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ సందర్శించి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరవ్వాలని సమయ



పాలన పాటించాలని క్రీడా మేలకువలు చురుకుగా నేర్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని క్రీడలలో ఎంత చురుకుగా పాల్గొంటే చదువులో కూడా అంతే చెరుపుగా రాణించగలరు అని క్రీడల వల్ల దేహదారుఢ్యం మరియు మానసికంగా దృఢంగా తయారవుతారు అని సూచించారు కోచ్ అబ్దుల్లా .ఉమా .లను అభినందించారు.

# అసైన్డ్ భూమిని దళితులు, పేదలకు ఇవ్వాలి

### తాసిల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**
లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ శివారులో గల పురంబోగు భూమిని పక్కదారి మల్లించకుండా అర్హులైన దళితులు పేదలకు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకటేష్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబటిపల్లి శివారుల గల సర్వేనెంబర్ 471 పోరంబోగు భూమిని అసైన్మెంట్ కమిటీ లేకుండానే పోరంబోగు భూమిని ఇతర గ్రామానికి చెందిన



వారికి ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాపోయారు. అంబటిపల్లి గ్రామానికి సంబంధించిన ఇట్టి సర్వేనెంబర్ 471 భూమిని అంబటిపల్లి గ్రామంలోని దళితులు పేదలకు ఇవ్వకుండా పక్క గ్రామమైన రాయవరంలోని ఇతర వర్గాలకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అంబటిపల్లి గ్రామంలో 600మంది దళితులు ఉన్నారని, ఎటువంటి భూమి లేకుండా 20 కుటుంబాలు ఉన్నాయని గుర్తు చేశారు. తమ గ్రామంలోని భూమిలేని దళితులు పేదలకు అన్యాయం చేసె ప్రయత్నాలను విరమించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, ఎంఆర్పిఎస్ తాలూకా ఇంచార్జి సిద్ధూ, బిఎస్పి మండల నాయకులు గిరిబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.





# సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం

### తొలి పుష్కర స్నానాన్ని ఆచరించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:**
ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరంలో గురువారం సరస్వతీ నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజైన గురువారం



ఉదయం 5:43 గంటలకు శుభ ముహూర్తాన పవిత్ర సంగమ ఘాట్ వద్ద శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి తొలి పుష్కర స్నానాన్ని ఆచరించి, ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ తదితర ప్రముఖులు పవిత్ర పుష్కర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

పుష్కరాలు ప్రారంభం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు త్రివేణి సంగమ తీరానికి భారీగా తరలివస్తున్నారు.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఘాట్ల వద్ద చలువ పందిళ్లు, మిస్ట్ ఫాస్ట్ ద్వారా నీటి జల్లులు



కురిసేలా చర్యలు, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లతో పాటు రవాణా, వైద్య సేవలను అందుబాటులో ఉంచారు.

భక్తుల రద్దీని నియంత్రించేందుకు, భద్రత కొరకు 2,500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

?12 రోజుల పాటు సాగనున్న ఈ సరస్వతీ నది అంత్య పుష్కరాలకు రాబోయే రోజుల్లో భక్తులు మరింత పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు..

# శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి

### ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించు కోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు.






శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఉదయం 5:30 గంటలకే ఉపాధి పనులు ప్రారంభించాలి

**కూలీలకు ఎక్కువ రోజులు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం,**

**ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు,**

**లింగాల మండలంలో ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధి హామీ పథకం నరేగా కింద చేపడుతున్న వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రణాళికలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

గురువారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం సూరారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న వ్యవసాయానికి అనుబంధంగా భూమి చదును (ల్యాండ్ లెవెలింగ్) పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పనులు జరుగుతున్న క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు, ఉపాధి హామీ కూలీలతో పనుల వివరాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో చేపట్టిన పనులు ఆలస్యం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వేజ్ కంపోనెంట్ కింద కార్మికులకు ఎక్కువ రోజుల ఉపాధి కల్పించే పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని, మెటీరియల్ కంపోనెంట్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

చెరువుల అభివృద్ధి, కాలువల నిర్మాణం, గ్రామీణ రహదారుల మరమ్మతులు, వర్షపు నీటి నిల్వ పనులు, పచ్చదనం పెంపు కార్యక్రమాలు వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, నరేగా పథకం ఈ ఏడాది జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా "వీబీజీ రామ్" పథకం అమల్లోకి రానుందని, కొత్త పథకం అమలుకు సంబంధించి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో చేపట్టిన ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలనే ప్రాధాన్యతతో అమలు చేయాలని ఆయన తెలిపారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కలెక్టర్ కూలీలతో మాట్లాడి రోజుకి ఎంత కూలి పడుతుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు ఉదయం 5:30 గంటలకు పనులు ప్రారంభించేసుకోవాలని, కూలీల వివరాలను అప్లోడ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో లింగాల తహసీల్దార్ వెంకట్, ఎంపీడీవో, మండల విద్యాధికారి బషీర్, సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటిని ఎండోమెంట్ అధికారి వెంకటలక్ష్మి గారు ఈరోజు ప్రమాణ స్వీకారం చెయిన్నారు. చైర్మన్ గా గంజి నర్సింహా మరియు కమిటీ సభ్యులుగా తాటిపాముల స్వామి గౌడ్, కోరబోయిన





కవిత, ఎడ్ల సంజీవ రెడ్డి, దేవరకొండ ఉపేందర్ చారి ప్రమాణ స్వీకారం చెసారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి గారు, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,మాజీ జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంగుల రాజిరెడ్డి, వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు,మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సత్తిరెడ్డి, వెల్లంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**గ్రంథాలయంలో శ్రీ సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**గ్రంథాలయ పాలకమండలి అధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సభా కార్యక్రమం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

గ్రంథాలయాలు దేశాన్ని అభ్యున్నతి వైపు నడిపించే విజ్ఞాన భాండాగారాలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని గ్రేడ్ వన్ శాఖా గ్రంథాలయంలో శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రంథాలయ ఆవరణలో దాత ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆనాడు స్వతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యవంతులను చేయడం మొదలుకొని నేటిదాకా ఎందరో యువ కులకు విజ్ఞానాన్ని అందించి తద్వారా వారు ఉన్నత స్థానాల్లో కొలువుతీరేలా చేసిన చరిత్ర గ్రంథాల యాలకు ఉందని ఆయన అన్నారు.

ప్రజలకు విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలు దశాబ్దాల కాలంగా ప్రజలకు విలువైన సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా షాద్ నగర్ గ్రంథాలయం కూడా పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు మొదలుకొని అందరికీ అన్ని రకాల విజ్ఞాన పుస్తకాలను అందజేస్తుందని ప్రశంసించారు. ప్రస్తుతం గ్రంథాలయ చైర్మన్‌గా ఉన్న మదన్మోహన్ రెడ్డి ఈ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి వైపు ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువకులకు గ్రంథాలయాల అవసరం ఎంతగానో ఉంటుందని, వారి అవసరానికి తగ్గట్టుగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయాలకు మొదటి నుంచి దాతల సహకారం కూడా ఎంతో ఉందని, షాద్ నగర్ గ్రంథాలయానికి కూడా ఎంతోమంది దాతలు పుస్తకాలను అందించారని గుర్తు చేశారు.

ఈ గ్రంథాలయానికి సంబంధించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో పాలకవర్గం సమాలోచనలు చేసి తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా తన సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**పదవులు తీసుకుని పక్కు ఇకలించవద్దు**

నాయకులు ఈ రంగంలోనైనా ఉత్సాహంగా పదవులు తీసుకోవడం మాత్రమే కాదు, ఆ పదవుల్లో తమదైన ముద్ర వేసేలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో తమ గుర్తింపు చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. లైబ్రరీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా సహకరించాలని పిలుపునిచ్చారు.

**రాజీవ్ గాంధీకి నివాళి**

షాద్ నగర్ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళిని ఘనంగా




జరిపింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి క్యూసెట్ శ్రీనివాస్ నక్క బాలరాజు వీరేష్ కుమార్ జూపల్లి చంద్రశేఖర్ సింగపాక అనిల్ అల్వాల దర్శన్ గౌడ్ నీళ్ల రవీందర్ గౌడ్ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు ఆర్ శ్రీకాంత్, ఫయాజ్ కాట్న రాజేష్ తూము కృష్ణారెడ్డి చీపురి శివరాములు యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి, పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందులాల్, ముభరక్ ,

జెపి జయప్రకాష్, దాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుద్ద నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


# భూగర్భ జలాల సంరక్షణ - వర్షపు నీటిని వడిసి పట్టాలి

**- ఎంపీడీఓ ఎం.డి.మోసిన్ బిన్ అహ్మద్**

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వర్షపు నీటిని వృథా కాకుండా వడిసి పట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని అధికారులు పేర్కొన్నారు.జలసంచయి జన భాగీదారి -- జల శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల బంగారికుంటతండ,కొత్తనందికొండ,గోన్యతండ గ్రామపంచాయతీల పరిధిలో తెలంగాణ సాంస్కృతిక కళాజాత బృందాల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం.డి.మోసిన్ బిన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలందరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భూగర్భ జలాలను కాపాడుకోవడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ,నీటిని పొదుపుగా వినియోగిస్తే భవిష్యత్‌లో తీవ్ర నీటి సమస్యలను నివారించవచ్చన్నారు.ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల మట్టాన్ని పెంచవచ్చని వివరించారు.అదేవిధంగా ఏ



పీ ఓ. సూర్యనాయక్ మాట్లాడుతూ చెరువుల్లో పూడికతీత, ఫారం పాండ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం,మొక్కల పెంపకం వంటి చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేసుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామపంచాయతీల సర్పంచులు పాతులోతు మాంగిని,మూడవత్ సేవ,రమావత్ జయమ్మ, పాతులోతు లక్ష్మి,టీ ఏ వినోద్,పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, బిక్షపతి,శ్రీనివాస్‌తో పాటు గ్రామస్థులు, ఉపాధి కూలీలు,రైతులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం నగర కమిటీ కలెక్టరేట్ ముందు అర్ధనగ్న ప్రదర్శన

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

మైనర్ బాలికను వేధించి,అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ కఠినంగా శిక్షించాలని, ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ రాజీనామా చేయాలని, లేదంటే నరేంద్ర మోడీ బండి సంజయ్ నీ మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ముందు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం




నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నిన్న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కన్న కొడుకును పోలీసులకు అప్పగించిన చరిత్ర ఎక్కడైనా ఉందా అని ప్రగల్బాలు పలికారు కదా కేంద్ర హోమ్ సహాయ మంత్రి అయి ఉండి నేరా రూపంలో ఎదుర్కొంటున్న ఒక కొడుకుని 8 రోజులు దాచిపెట్టిన చరిత్ర ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు.

ఒక నేరస్తుని దాచిపెట్టి, తన మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని కేసును తప్పుదోవ పట్టించిన బండి సంజయ్ పైన కూడా ఏ 2గా కేసు నమోదు చేయాలని, డిమాండ్ చేశారు.

బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని తాను మంత్రిగా ఉంటే కేసును నీరుగార్చి న్యాయవిచారణ జరగకుండా అడ్డుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.

బేటి బచావో అని నినాదాలు చేస్తున్న బిజెపికి బండి సంజయ్ కొడుకు చేసిన ఘనకార్యం కనబడడం లేదా

చట్టాన్ని కాపాడి ప్రజలను రక్షించవలసిన కేంద్ర హోమ్ సహాయ మంత్రి కొడుకే మైనర్ బాలిక పై అత్యాచారం చేస్తే ఇక దేశంలో మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

బండి భగీరథ తప్పు చేయకుంటే 8 రోజులు ఎందుకు పారిపోయాడని, దొరికిన తర్వాత ఫోక్సో కేసు ఆధారాలు లేకుండా ఫోన్లో సిమ్ ఎందుకు మాయం చేశాడని అన్నారు.ఇవన్నీ కేంద్ర హోమ్ మినిస్టర్ కు కనబడడం లేదా, ఇంకా బండి సంజయ్‌ని మంత్రివర్గంలో ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు.

ఫోక్సో కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాల్సింది పోయి, కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సామాన్యుడు తప్పు చేస్తే వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి ఆచూకీ తెలుపమని విచారించే పోలీసులకు బండి సంజయ్ కూడా ఎనిమిది రోజులు దొరకలేదా "అతని స్టేషన్‌కి పిలిచి ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు.

చట్టం ఉన్నోడికి చుట్టమా" పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.

ఈ కేసులో నేరస్తునికి సహకరించిన బండి సంజయ్ ని కూడా నేరస్తునిగా పరిగణించాలని, తనని వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల బండి సంజయ్ రాజీనామా చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్,నగర కమిటీ సభ్యులు పున్నం రవి, ఆసంపల్లి వినయ్, డబిల్ కార్ శ్రీకాంత్,భూమేష్, అరవింద్, అక్షయ్, రాకేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ జూనియర్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

2026-27 విద్యా సంవత్సరానికి అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ జూనియర్



కాలేజీలో 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారిణి ఎస్. నాగలక్ష్మి తెలిపారు.

6వ తరగతిలో 40 సీట్లు,ఇంటర్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ కోర్సులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, లెక్చరర్ల బృందం ద్వారా నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు.

అదేవిధంగా విద్యార్థినులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్మ్ అందించబడనున్నాయని చెప్పారు.కంప్యూటర్ విద్య,క్రాఫ్ట్ శిక్షణతో పాటు ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ కూడా అందించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించబడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను కేజీబీవీ జూనియర్ కాలేజీలో చేర్పించి,వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రత్యేక అధికారిణి ఎస్. నాగలక్ష్మి కోరారు.



# నీర్నెములలో అధికారుల ఏకపక్ష ధోరణి నడవదు

**- చట్టప్రకారం పాలన సాగాల్సిందే!**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు..**

**హైకోర్టులో పిల్ (పిల్) వేస్తాం**

**హనుమాన్ యూత్ హెచ్చరిక**

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**

గ్రామ పంచాయతీల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని నీర్నెముల గ్రామ "హనుమాన్ యూత్ అసోసియేషన్" సభ్యులు మరియు గ్రామ బాధ్యతాయుత పౌరులు స్థానిక అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ సభల నిర్వహణ, పారదర్శకత, జవాబుదారీతనం అమలు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి అధికారికంగా వినతి పత్రం (రిసీవ్డ్ కాపీ నెం: హెచ్ వై ఎ / సి ఎస్ ఎఫ్ / ఎన్‌ఆర్‌ఎంఎల్ - జీపీ /2026/05/01) అందజేశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. చట్ట ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహించడం తప్పనిసరి అయినప్పటికీ, ప్రజా భాగస్వామ్యం కోసం, అభివృద్ధి పనుల వేగవంతం కోసం ప్రతి నెల గ్రామ సభ లేదా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సభ జరగడానికి 7 రోజుల ముందే ఊరిలో డప్పు చాటింపు వేసి, నోటీసు బోర్డు ద్వారా ప్రజలందరికీ సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

అర్హుల ఎంపికలో రాజకీయం చేస్తే ఊరుకోం ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, దళిత బంధు, రైతు భరోసా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం, రికమండేషన్లు నడవడానికి వీల్లేదని వారు తేల్చి చెప్పారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలోనే, ప్రజలందరి సమక్షంలో బహిరంగంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల ద్వారా వచ్చే నిధులు, జనరల్ ఫండ్ ఖర్చుల వివరాలను ప్రతి ఆరు నెలలకోసారి 'సోషల్ ఆడిట్' (సామాజిక తనిఖీ) ద్వారా గ్రామ సభలో ప్రజల ముందు ఉంచాలని చట్టాన్ని గుర్తు చేశారు.

వీడియో రికార్డింగ్, డిజిటల్ సాక్ష్యాలు తప్పనిసరి గ్రామ సభల్లో పారదర్శకత కోసం ప్రతి సభను వీడియో రికార్డింగ్ చేయాలని, పనుల పురోగతిని తెలుపుతూ 'జియో-ట్యాగింగ్' మరియు డిజిటల్ ఆడిట్ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అధికారులను కోరారు. అలాగే, ఏ సేవ ఎన్ని రోజుల్లో అందుతుందో తెలిపే "సిటిజన్ చార్టర్" బోర్డును పంచాయతీ ఆఫీస్ బయట ప్రజలకు కనిపించేలా పెద్ద బోర్డు రూపంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రూల్స్ అతిక్రమిస్తే కోర్టు మెట్లు ఎక్కుతాం! "తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018, జీవో నెంబర్ 114, జీవో నెంబర్ 30 మరియు ఆర్టీఐ సెక్షన్లను ఉల్లంఘించడం శిక్షార్హమైన నేరం. అధికారులు చట్టాన్ని పక్కనబెట్టి ఏకపక్షంగా వ్యవహరిస్తే పౌర హక్కుల ఉల్లంఘన కింద భావిస్తాం. దీనిపై ఉన్నతాధికారులైన ఎంపీడీఓ , డీపీవో మరియు జిల్లా కలెక్టర్‌కు సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేయడమే కాకుండా, గౌరవ హైకోర్టులో పిల్ (పిఐఎల్ - పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) దాఖలు చేయడానికి కూడా వెనుకాడం" అని హనుమాన్ యూత్ ప్రతినిధులు హెచ్చరించారు.

ఈ వినతి పత్రంపై తీసుకున్న చర్యల వివరాలను సిటిజన్ చార్టర్ నిబంధనల ప్రకారం 15 రోజుల్లోగా తమ అసోసియేషన్‌కు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీవ్రం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, బాధ్యతాయుత పౌరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**



నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ,పాడి పరిశ్రమ అభివృద్ధి,క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో ప్రజల వద్దకే పోలీసు సేవలు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**ఒక ఫోన్ కాల్‌తో మీ వద్దకే పోలీసు సేవలు**

**సంఘటన స్థలానికే చేరుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్న పోలీసులు**

**అత్యవసర సమయంలో ప్రజలకు అండగా జిల్లా పోలీసులు**

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**




ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో నారాయణపేట జిల్లా పోలీసులు ఆన్‌సైట్ -ఎఫ్ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఫిర్యాదు దారులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, సంఘటన జరిగిన ప్రదేశానికే వెళ్లి ఫిర్యాదులను స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసే ఈ విధానం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా, నమ్మకమైన పోలీసు సేవలు అందించాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ 'ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్' విధానాన్ని అమలు చేస్తోంది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో, సంఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రత్యేకించి మహిళపై అత్యాచారాలు,చిన్న పిల్లలపై జరిగే నేరాలు,రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చోరీలు, గొడవలు, మిస్సింగ్ కేసులు, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, ర్యాగింగులు,వృద్ధులు, దివ్యాంగులు,గ్రామీణ ప్రాంత ప్రజలు,అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఈ సేవ ఎంతో మేలు అనేక సందర్భాల్లో ప్రజలుఅత్యవసర సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో 100 డయల్ కు గాని లేదా సంబంధిత పోలీస్ అధికారికి నేరుగా ఫోన్ చేసి సమాచారం అందజేస్తే పోలీసు అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి తక్షణ చర్యలు ప్రారంభిస్తారు. సమస్య ఎక్కడ జరిగినా... ప్రజలకు పోలీసు సహాయం త్వరగా అందాలన్నదే మా లక్ష్యం. ఫిర్యాదు వచ్చిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు.దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు కేసుల దర్యాప్తు మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని,వనపర్తి జిల్లా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించే దిశగా కృషి చేస్తున్నారు.ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావాలి.ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు న్యాయం అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈ విధానం ద్వారా ఇప్పటికే పలు కేసుల్లో బాధితులకు వేగవంతమైన న్యాయం అందుతున్నట్లు తెలిపారు. భయపడకుండా ముందుకు వచ్చి సమాచారం అందిస్తే పోలీసు శాఖ ప్రతి బాధితుడికి అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.





# భక్తులకు ఎండ నుండి ఉపశమనం కోసం ఏర్పాట్లు...


**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రస్తుతం నెలకొన్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పుష్కర స్నానాలకు వెళ్లే మార్గాల్లో భక్తులకు చల్లదనం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, మిస్ట్ ఫాగ్ స్ప్రింకర్ల ద్వారా నీటి జల్లులు కురిసేలా ఏర్పాటు చేశారు.. ఈ ఏర్పాట్లు భక్తులకు ఎండ నుండి ఉపశమనం కల్పిస్తూ, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందిస్తు న్నాయి. అలాగే, తాగునీరు, షెడ్లు, వైద్య సదుపాయాలు తదితర ప్రాథమిక సదుపాయాలను విస్తృతంగా ఏర్పాటు చేశారు. భక్తులు సౌకర్యవంతంగా పుష్కర స్నానాలు ఆచరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు..

# సరస్వతి మాత అమ్మ వారికి పండ్ల రసాలతో అభిషేకం

**జగిత్యాల, అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణానికి అతి సమీపంలో నూకపెల్లి గ్రామ శివారులో గుట్ట పై కొలువై ఉన్న శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో జేష్ఠ అధిక మాసం అమ్మ వారికి ఇష్టమైన పంచమి తిథి రోజు సరస్వతి అంత్య పుష్కారాల ప్రారంభ సందర్భంగా ఆలయంలో 2026 మే 21 గురువారం రోజున ఉదయం 5.30 గంటలకు సరస్వతి అమ్మ వారి మూల మూర్తికి 108 చెంబుల గంగ నీటి తోను అలాగే వివిధ రకాల పండ్ల రసాలతో, పంచామృతాలతో మూల విరాట్ కు అభిషేకము ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వహస్తాలతో తయారు చేసి తీసుకు వచ్చిన పంచామృతాలతో పాటు వివిధ పండ్ల రసాలతో అమ్మ వారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు, అమ్మవారి అభిషేకం ను కనులారా తిలకించారు. అభిషేకం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. తదుపరి వచ్చిన భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు కేతిరాజు లక్ష్మీ నరసింహ శర్మ, సాహితీ మరియు అర్చకులు రాధాకృష్ణ శర్మ ఆద్వర్యంలో జరిగింది.

ఆలయ చైర్మన్ బండారి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ,






ఆలయ కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు-శ్రీలత దంపతులు, కమిటీ సభ్యులు గంప రాములు, చకినం కిషన్, బోనగిరి సురేష్, వెన్నమనేని కృష్ణారావు-వనిత దంపతులు మరియు బండారి శ్రీనివాసరావు, గోపాల్ రావు, మానేరు సురేష్, చిలుక రవీందర్, గుడూరి నరేష్, రోచన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో మంథని మహిళల సేవాభావం..

**ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్న మహిళలు**

**పెద్దపెల్లి అక్షిత ప్రతినిధి:**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి సేవ కార్యక్రమంలో మంథని ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. మంథని బి ఆర్ ఎస్ నాయకురాలు పుప్పాల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంథనిలోని మరి వాడకు చెందిన



10 మంది మహిళలు తిరుమలలో నిర్వహించిన శ్రీవారి సేవ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన సహాయం అందించడం, క్యూ లైన్లలో భక్తులకు సూచనలు ఇవ్వడం, పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి పలు సేవా కార్యక్రమాలను మహిళలు నిర్వర్తించారు.

ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. తిరుమల శ్రీవారి సేవలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా నిలిచిందన్నారు. ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు దర్శనానికి వచ్చే తిరుమలలో వారికి సేవ చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగిందని తెలిపారు. ఇలాంటి పవిత్ర సేవలో పాల్గొనే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సేవా భావం, భక్తి మరింత పెరిగాయని అన్నారు.

పుప్పాల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సేవల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. మంథని ప్రాంతానికి చెందిన మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తిరుమలలో సేవ చేయడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మహిళలను కూడా శ్రీవారి సేవ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

శ్రీవారి సేవలో పాల్గొన్న మహిళలు తిరుమలలోని ఆలయ వాతావరణం, భక్తుల ఆధ్యాత్మిక నమ్మకం, సేవా కార్యక్రమాల నిర్వహణ తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. సేవ చేయడం ద్వారా భక్తుల నుంచి మంచి ఆదరణ లభించిందని, శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావాలని కోరుకుంటున్నామని మహిళలు ఆకాంక్షించారు.

# లింగాల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ధాన్యాల కొనుగోలు కేంద్రాల పరిశీలన

### ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత ముఖ్యం

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండల కేంద్రంలో పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కజొన్న, వరి కొనుగోళ్లకు రైతులకు అందుతున్న సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల



పురోగతి, గ్రామ స్థాయిలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంపై ప్రత్యక్షంగా పరిశీలించి, వివరాలను సేకరించి, సమీక్ష నిర్వహించి సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు.

ముందుగా లింగాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వరి, మొక్కజొన్న ధాన్యాల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే విధానం, తూకం ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా సరైన ప్రణాళికతో కొనుగోళ్లు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ధాన్యం తరలింపు ప్రక్రియకు అవసరమైన లారీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని,




రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తార్పులు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం లింగాల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన కలెక్టర్ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, నిర్మాణ సామగ్రి లభ్యత, పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

లబ్ధిదారులకు సామాగ్రి, ఇసుక, ఇతర అవసరమైన నిర్మాణ సామగ్రి సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, పనులు మధ్యలో నిలిచిపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అధికారులను గుర్తించి రెండోవ విడతలో ప్రభుత్వం అందజేసే ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పార్కింగ్ స్థలాలను పరిశీలించిన వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడం హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు మార్గంలో వాహన పార్కింగ్ కోసం అవసరమైన స్థలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ గురువారం సంబంధిత అధికారులతో కల్సి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులతో కలసి హనుమకొండలోని అశోక జంక్షన్, హన్మకొండ



చౌరస్తా, ఏనుగుల గడ్డతో పాటు వరంగల్ నగరంలో పోచమ్మ మైదాన్, హెడ్ పోస్టాఫీస్ ప్రాంతాలను సందర్శించి ఈ ప్రాంతాల్లో వాహన పార్కింగ్ ఎర్పాటుకు అవసరమైన స్థల విస్తీర్ణం, సాధ్యాసాధ్యాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో క్షేత్ర స్థాయిలో అధికారులతో చర్చించడం జరిగింది.

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధానంగా ట్రై సిటి ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకుగా వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్ ముందుగా వాహనాలను పార్కింగ్ చేయకుండా భవన సెల్లార్లలో వాహనాలను పార్కింగ్ చేసే విధంగా సంబంధిత వ్యాపారస్తులను ట్రాఫిక్ అధికారులు అదేశించాలని తద్వారా కొద్ది వరకు పార్కింగ్ సమస్యను అధిగమించగలమని పోలీస్ కమిషనర్ పెర్కోన్నారు.

ఈ పరిశీలన సిపి వెంట సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, ట్రాఫిక్ అడిషినల్ డిసిపి ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు వెంకన్న, సుజాత, హన్మకొండ, మట్టెవాడ ఇన్స్‌సెక్టర్లు శివకుమార్, కరుణాకర్‌తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# దొంగే దొంగ అన్న చందంగా కబ్జాల పర్వం

### కబ్జాదారులే కబ్జా జరిగినట్లు ఆరోపణలు చేయడం హాస్యస్పదం

### వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశాయిపేటలోని 308 సర్వే నంబర్లు బారాస నాయకులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇండ్లు నిర్మిస్తున్నారని వచ్చిన కథనం ప్రకారం గురువారం వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ నిజనిర్ధారణకు సందర్శించారు. ఈ సందర్భంగా కబ్జాకు గురి అయ్యిందన్న స్థలం గుంటన్నర కాదని కేవలం 45 గజాలు మాత్రమే ఉంటుందని ఇది 1992లో అప్పటి శాసనసభ్యుడు దోనేపూడి రమేష్ బాబు ఇండ్లు లేని పేదవారికి ఇచ్చిన




పట్టా అని గతంలో ఈ పట్టా ఎక్కడ వాడలేదని వాడినట్లయితే ఆ స్థలాన్ని ప్రభుత్వ పరం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఈ పట్టాను తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన తోళ్ల పరిశ్రమల ట్రేడ్ యూనియన్ నాయకులు మాజీ జాతీయ వెజ్ బోర్డ్ చైర్మన్ జన్ను జకర్యాకు 1992లో ఇవ్వగా తాను ఆర్థికంగా ఇల్లు కట్టుకునే స్తోమత లేక గతంలో ఉన్న ఇల్లు పూర్వపు అనివార్య కారణాల వల్ల ఆర్థిక స్థితి అనుకూలించక అమ్ముకోవలసి వచ్చిందని తనకు ఇచ్చిన పట్టాలో ఇప్పుడు ఇల్లు నిర్మించుకుంటుండగా



ఈ జాగాపై కన్నేసిన కాంగ్రెస్ నేతలు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తాను గతంలో పట్టా ఉపయోగించుకుని ఇల్లు నిర్మాణం చేసుకున్నట్లయితే ఏ శిక్షకైనా సిద్ధమేనని అన్నారు.

గతంలో ఈ ప్రాంతంలో పేదవారికి ఇచ్చిన ఇండ్ల స్థలాలు వికలాంగుల ఇండ్ల స్థలాలు కబ్జా చేసి అమ్ముకున్న వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాసేవారు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారి ఎదుగుదలకు కూడా తానే కారణమని అయినప్పటికీ ఈ స్థలంపై కన్నేసి తనను బదనాం చేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తనపై ఆరోపణలు చేసే వ్యక్తులు నిజాలు గ్రహించి మసులుకోవాలని సూచించారు.

తాను తప్పు చేసినట్లయితే తనపై తీసుకునే చర్యలకు సిద్ధంగా ఉన్నానని తనపై ఆరోపణలు చేసిన వ్యక్తులు చేసిన కబ్జాలు మోసాలు ప్రజాక్షేత్రంలో పెట్టి న్యాయపోరాటం చేస్తానని వారి చేత మోసాలకు గురైన బాధితుల చేత ఫిర్యాదులు ఇప్పించి వారి తరఫున న్యాయపోరాటం చేస్తానని ఈ సందర్భంగా జన్ను జకారియా అన్నారు.

ఈ కార్యక్రమంలో బారాస నేతలు ఇట్యాల రాజు పటేల్, నాగిన బోయిన రామ్కీ యాదవ్, అంకతి రవి, రాజిరెడ్డి, జన్ను దయాకర్, మంద సురేష్, మధుకర్, స్నేహరాజు, సునీల్, ప్రదీప్ స్థానికులు బాధితులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ప్రధాని

# రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం నాడు రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీని పరిచయంచేశారని, సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు పొందారని అన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలని, ఆయన ఆకాంక్షించారు, దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అని తెలిపారు.



ఈ కార్యక్రమానికి డిసిసి సెక్రెటరీ కొత్తపెల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహణ కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, గుత్తా నర్సిరెడ్డి మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం రామిని రమేష్, శంబాల వెంకన్న, ఉపసర్పంచ్ మోటే రమేష్, వార్డు సభ్యులు కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి, మోటి మహేష్, బండ లింగస్వామి, గొరిగే శేఖర్, మొహమ్మద్ అంజత్, నకిరేకంటి సుదర్శన్, గోదాసు శ్రీమన్నారాయణ, ఎండి అక్రమ్, కేశవదాసు వెంకటేశం, మహమ్మద్ రిజ్వాన్ ఎండి జానీ గోపగోని సహదేవ ఈ నా లాయతుల్లా బేగ్ సైదాచారి కొమ్ము రాజు ఆముద లక్ష్మణ్ ఎర్ర శేఖర్ గౌడ్ బత్తుల నవీన్ బాలగోని గణేష్ వీరమల్ల లింగస్వామి కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.